# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )




## పద్దెనిమిదో జెర్సీకి 18 ఏళ్లు.. క్రికెట్ రారాజు ఘనతలివే..




భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ మరో మైలురాయని అధిగమించాడు. డశాబ్ద కాలానికి పైగా టీమిండియా విజయాల్లో కీలకమవుతున్న విరాట్.. అంతర్జాతీయ క్రికెట్‌లో పద్దెనిమిదేళ్లు పూర్తి చేసుకున్నాడు.

సరిగ్గా ఇదేరోజు.. 2008లో ఆగస్టు 18వ తేదీన శ్రీలంకపై వన్డేలో అరంగేట్రం చేసాడు కోహ్లీ. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకునేదే లేకుండా సాగిన అతడి కెరీర్‌లో ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు, అబ్బురపరిచే విజయాలు, అపూర్వంత శతకాలు ఉన్నాయి.

## ఆట అదిరినా.. 'విలియమ్స్ సిస్టర్స్'కు విజయం దక్కలే..!



ఒకప్పుడ మహిళల టెన్నిస్‌ను ఏలిన 'విలియమ్స్ సిస్టర్స్' మనఫటి జోరు చూపలేకపోయారు. కోర్టులోకి దిగారంటే తిరుగులేని అధిపత్యంతో రికార్డులు బద్దలుకొట్టి సెరీనా విలియమ్స్, వీనస్ విలియమ్స్‌లు నాలుగేళ్ల తరువాత డబుల్స్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఓటమి చవిచూశారు. వైల్డ్ కార్డ్ ఎంట్రీతో సిన్సినాటి ఓపెన్‌లో బరిలోకి దిగిన ఈ అమెరికా నల్లకలువలు ప్రేక్షకులను అలరించారు. కానీ, మ్యాచ్ మాత్రం గెలవలేకపోయారు.

మర్తా కోస్ట్యుక్ – పీటన్ స్టెర్న్స్ చేతలో అనూహ్యంగా ఓటమి పాలయ్యారు.

## ఓపెనర్‌గా రెన్‌షా.. వార్నర్ తర్వాత ఏడుగురిని మార్చిన ఆస్ట్రేలియా.




సొంతగడ్డపై బంగ్లాదేశ్ చేతిలో ఘోర ఓటమితో ఆస్ట్రేలియా క్రికెట్ మేకొంది. ప్రపంచ నంబర్ 1 జట్టైన తమను బంగ్లా 9 వికెట్లతో చిత్తు చేయడం నమ్మలేకపోతున్న ఆసీస్ సెలెక్టర్లు.. రెండో టెస్టుకు కీలక మార్పు చేసారు. ఓపెనర్‌గా విఫలమవుతున్న జేక్ వెట్రెరాల్‌పై వేటు వేసి... మాథ్యూ రెన్షాను తీసుకున్నారు. దాంతో, మూడేళ్ల తరువాత ఈ లెఫ్ట్ హ్యాండర్ టెస్టు జట్టుకు ఎంపికయ్యాడు. అయితే.. మూడో స్థానంలో నిరాశపరుస్తున్న మార్నస్ లబుషేన్‌కు మరో అవకాశం ఇచ్చారు.

## 17 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులు.. ఖేల్ రత్న ఎవరూ లేరు




కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ ఇవాళ 2025 జాతీయ క్రీడా పురస్కారాలను ప్రకటించింది. 17 మంది క్రీడాకారులను అర్జున అవార్డు వరించింది. వరల్డ్‌కప్ విన్నింగ్ చెస్ ప్లేయర్ దివ్యా దేశముఖ్, డెకాథ్లెట్, హైజంపర్ తేజస్విన్ శంకర్, షట్లర్ గాయత్రి గోపిచంద్ అర్జున అవార్డు జాబితాలో ఉన్నారు. గ్రాండ్‌మాస్టర్ విదిత్ గుజరాతీ, గాయత్రి డబుల్స్ పార్ట్నర్ ట్రీసా జోలీ, బాక్సర్ నరేందర్ బెర్వాల్, రైఫిల్ షూటర్ ధనుష్ శ్రీకాంత్ కూడా అర్జున గెలిచిన వారిలో ఉన్నారు. సెలక్షన్ కమిటీ మొత్తం 24 మంది పేర్లను అర్జున అవార్డుకు రికమండ్ చేసింది. కానీ 17 మంది పేర్లను మాత్రమే అప్రూవ్ చేశారు. అర్హులైన క్రీడాకారులకు మాత్రమే అవార్డులు ఇవ్వాలన్న ఉద్దేశంతో ఆటగాళ్ల జాబితాను చాలా కట్టుదిట్టంగా స్క్రీనింగ్ చేశారు. దీంతో అవార్డుల ప్రకటన సుమారు ఆరు నెలలు ఆలస్యమైంది. 2025 ఏడాదికి మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డు ఎవరికీ దక్కలేదు. ఆ కేటగిరిలో ఈ సారి కేంద్రం ఎవరికీ అవార్డును ఇవ్వలేదు.

1962 ఆసియా క్రీడల గోల్డ్ మెడలిస్ట్ ఫుట్‌బాలర్ అరుణ్‌మైనాయిగంకు జీవితకాల సాఫల్య అర్జున అవార్డును ప్రకటించారు.

## ఎన్టీఆర్-త్రివిక్రమ్ సినిమాపై హాట్ టాపిక్..



టాలీవుడ్ మోస్ట్ అంటిసిపేటెడ్ కాంబినేషన్‌లో ఒకటైన యంగ్ టైగర్ ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రాబోయే సినిమాకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికర వార్త తెగ చక్కర్లు కొడుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఎన్టీఆర్ ఆర్ట్స్' తాజాగా రెండు సూపర్ టైటిల్స్‌ను అధికారికంగా రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. తారక్-త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా బయటకు వచ్చిన ఈ టైటిల్స్ మరింత హైప్‌ను సృష్టిస్తున్నాయి.

## రజనీకాంత్ 'జైలర్ 2' నుంచి అదిరిపోయే అప్‌డేట్..

సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సీక్వెల్ చిత్రం 'జైలర్ 2' నుంచి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్‌డేట్‌ను విడుదల చేశారు. 'ది ఫీస్ట్ ఈజ్ రెడీ' అంటూ చిత్ర బృందం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ ఫస్ట్ సింగిల్ ఆగస్టు 21వ తేదీన విడుదల కానున్నట్లు తెలిపింది.





ప్రచురణకర్త : టీ మీడియా (తెలుగు డిజిటల్) ఎడిటర్ : శనిగపాటి మురళీ కృష్ణ RNI No. APTEL/2026/XXXXXX సంప్రదించండి : 91333 19757 e-mail : tmediatelugu@gmail.com / www.tmedia.net.in